# గ్రంథాలయాలు విజ్ఞానబండాగారాలు వాటిని విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవాలి

**పెదపాడు గ్రంథాలయ పాలకుడు జాన్ బాబు**

**దెందులూరు జూన్ 2 నవభూమి ::**పెదపాడు శాఖా గ్రంథాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం విద్యార్థిని విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ కుమారి నీలాద్రి నాగపావని లోకమాన్య"బాలగంగాధర్ తిలక్" జీవిత చరిత్రను విపులంగా తెలియపరచి, ఈయన ది:23/07/1856 లో జన్మించినారు,ది:01/08 1920లో మరణించినారని, ఈయన జాతీయవాది, సంఘసంస్కర్త,భరత జాతీయెద్యమ పితగా పేర్కొంటారు. అతను జాతీయ ఉద్యమాన్ని కొత్త పుంతలు తొక్కించాడు దేశవ్యాప్తంగా సామాన్య ప్రజల్ని ఆ ఉద్యమంలో పాల్గొనేటట్లు చేయడంలో అతను చెప్పుకోదగిన పాత్ర పోషించాడు,అందుకే ఆయనను భారతదేశంలో బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేగిన అశాంతికి మూలకారకుడిగా భావిస్తారు. ఈయనకు "లోకమాన్య"అని బిరుదు కలదు. భారత స్వాతంత్రోద్యమ మూలకర్తలుగా పేరుగాంచిన లాలా లజపతిరాయ్, బాలగంగాధర్ తిలక్,బిపిన్ చంద్రపాల్ త్రయంలో ఈయన ఒకడు అని కొనియాడారు. అనంతరం శ్రీ మాధురి రచించిన "గుణవంతుని సలహాలు" అనే పుస్తకం నుండి గుణవంతుడు ఎలా ప్రవర్తిస్తాడు అనే విషయమై విద్యార్థులచే చదివించడం, కథల చెప్పించడం,పుస్తక సమీక్ష చేయించడం జరిగినది. తరువాత నృత్య శిక్షణలో భాగంగా బాలబాలికల చేత డాన్స్ నేర్పించి వారితో చేయించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు 10 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి శ్రీ దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించుట జరిగినది. పాల్గొనిన విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ పంచిపెట్టడం జరిగినది అని జాన్ బాబు తెలియజేశారు.



## దెందులూరు హైస్కూల్ హెచ్ఎం వడ్లపట్ల విజయకుమార్‌కు పలు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు



**దెందులూరు జూన్ 2 నవభూమి:** దెందులూరు శ్రీమతి గారపాటి హైమావతి దేవి ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులుగా విధులలో చేరిన శ్రీ వడ్లపట్ల విజయ్ కుమార్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈయన గతంలో రాచూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పనిచేశారు, ప్రధానోపాధ్యాయుల బదిలీల్లో భాగంగా దెందులూరు ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా వచ్చి ఉన్నారు. పాఠశాల సిబ్బంది శ్రీనివాసరావు భాస్కర్ ప్రసాద్ సాయిరాం ఆశీర్వాదం గొల్లపూడి వెంకటేశ్వరరావు ప్రభుపాల్ వెంకటేష్ పద్మ గణేష్ గణేష్ ఉపాధ్యాయులు నూతనముగా విధులలో చేరినటువంటి శ్రీ వడ్ల పట్ల విజయ్ కుమార్ కి స్వాగతం పలుకుతూ పుష్ప మాలలతో బొకేలతో శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లారెడ్డి బాలాజీ. పలు ఉపాధ్యాయులు ఉన్నారు. ఈ సందర్భంగా దెందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం గా బాధ్యతలు చేపట్టిన వడ్లపట్ల విజయకుమార్ మాట్లాడుతూ విద్య వ్యవస్థ బలోపేతానికి దెందులూరు హైస్కూల్ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని వడ్లపట్ల విజయకుమార్ అన్నారు.

## వేగివాడలో రేషన్ సరుకులు అందజేత

**టిడిపి యువనేత దెందులూరు నియోజకవర్గం అధ్యక్షులు కొనకళ్ళ శివమణి గౌడ్ హాజరు**



**దెందులూరు జూన్2 నవభూమి :**తెలుగుదేశం ప్రభుత్వం రేషన్ వ్యవస్థ బలేపేతం చేసేందుకు రేషన్ డీలర్ల ద్వారా బియ్యం సరుకులను అందిస్తుందని తెలుగుదేశం పార్టీ యువనేత, గౌడ్ సంఘం దెందులూరు నియోజకవర్గ అధ్యక్షులు కొనకళ్ళ శివ మణి గౌడ్ అన్నారు. ఆదివారం దెందులూరు నియోజకవర్గంలోని పెదవేగి మండలం వేగివాడ గ్రామంలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గారి ఆదేశాలమేరకు రేషన్ షాప్ ను స్థానిక టిడిపి నేతలతో కలిసి శివమణి గౌడ్ రేషన్ షాపులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెరుగుగూడెంలో రేషన్ సరుకుల పంపిణీ

**కార్యక్రమం ప్రారంభించిన మాజీ సర్పంచ్ యలమర్తి శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు పావులూరి దశరధరామయ్య**



**దెందులూరు జూన్ 2 నవభూమి :**తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రేషన్ సరుకులు ప్రక్రియను రేషన్ షాపులు ద్వారా అందిస్తుందని దెందు ఎలూరు మండలం పెరుగు గూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి శ్రీనివాసరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పావులూరి దశరధరామయ్య అన్నారు. ఆదివారం దెందులూరు మండలం పెరుగు గూడెం గ్రామంలో రేషన్ షాపుల ద్వారా బియ్యం పంచదార సరుకులు అందించే కార్యక్రమాన్ని పెరుగు గూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ యలమర్తి శ్రీనివాసరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పావులూరి దశరధరామయ్య లు ప్రారంభించారు. టిడిపి నాయకులు, టిడిపి నాయకులు ఉన్నారు.

## ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం: శుభాకాంక్షలు తెలియజేసిన దళిత సేన నాయకులు


**దెందులూరు జూన్ 2 నవభూమి :**విజయవాడలోని తుమ్మలపల్లి కలక్షేత్రంలో ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన మాజీ ఎక్సైజ్ శాఖ మాత్యులు కొత్తపల్లి సామ్యూల్ జవహర్‌ని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవిప్రకాష్ ఆధ్వర్యంలో దళిత సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకర్ల మోడీ వెంకటరావు దళిత సేన పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు చీలి మోహనరావు కలిసి సాలువా కప్పి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్సీ లపై జరుగుతున్న దాడులను పూర్తిస్థాయిలో అరికట్టుటకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టముగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జోహార్ కు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



### వచ్చే రంజాన్ నుంచి..ముస్లిం కుటుంబాలకు

# రంజాన్ తోఫా ఇస్తాం

◆ మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ◆ అశోక్ నగర్‌లో రూ.65లక్షలతో మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ◆ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, ముతవల్లులు, మత పెద్దలు






**అనంతపురం జూన్ 02 నవభూమి :**వచ్చే రంజాన్ నుంచి ముస్లిం కుటుంబాలకు ప్రభుత్వం రంజాన్ తోఫా అందిస్తుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని అశోక్ నగర్ లో 65 లక్షలతో నిర్మించిన మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ ను ఆయన ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులతో కలిసి ప్రారంభించారు. షకీల్ షఫీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మసీదు కె.ఎం సఫివుల్లా వివిధ రాష్ట్రాల నుంచి ముతవల్లులు, మత పెద్దలు, ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఏడు నెలల క్రితం ఇదే మసీదుకు తానే భూమి పూజ చేశానని ఇప్పుడు ఆ మసీదు ప్రారంభోత్సవం కూడా తన చేతుల మీదుగా జరగడం ఆనందంగా ఉందన్నారు. ఇంతమంది మతపెద్దలు ముతవల్లుల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రతినిత్యం ముస్లిం, మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న షకిల్ షఫీ ఈ కార్యక్రమానికి తనను ప్రత్యేక ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక హజ్ యాత్ర, దుల్హన్ పథకం, షాదీఖానాలకు సహకారం అందిస్తోందన్నారు. నగరంలో మొత్తం 125 మసీదులు ఉన్నాయని అక్కడ ఏమైనా మరమ్మతులు, మౌలిక సదుపాయాల కోసం నిధులు వచ్చేలా తన వంతుగా సహకరిస్తానన్నారు. కబరస్థాన్ లో కోటి రూపాయలతో కాంపౌండ్ వాల్, స్ట్రీట్ లైట్లకు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నగరంలో ముస్లిం సోదరులకు ఏ ఇబ్బంది ఉన్నా.. తాను ముందు ఉంటానని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. మరోవైపు కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ఈ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. ఈ ఏడాది కాలంలోని అనేక అంశాల్లో సానుకూలంగా స్పందించిందన్నారు. ముస్లింల సంక్షేమానికి, భద్రతకు ఈ ప్రభుత్వం అండగా ఉందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు ఏపీ ఈ విషయంలో రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. షకిల్ షఫీ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం మైనార్టీలకు వ్యతిరేకమంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. కోటి రూపాయలతో కబరస్తాన్ నిర్మాణ పనులు చేపట్టారంటే.. ఈ ప్రభుత్వం ఎంత అండగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఇలాంటి విమర్శలను తిప్పికొడుతూ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి వైపు కలసి నడుద్దామని ఆయన పిలుపునిచ్చారు.

## ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ప్రమాణస్వీకారం





**దెందులూరు జూన్ 2 నవభూమి :**ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఏలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యాదవ సంఘం ముద్దుబిడ్డపెద్దిబోయిన శివప్రసాద్ ఏలూరు జిల్లా ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా ఏలూరు చలసాని గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రమాణస్వీకార మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణ (చంటి ) , ఏలూరు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులుతో కలిసి హాజరై అభినందనలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆప్కోబ్ చైర్మన్, ఏలూరు డిసిసిబి చైర్మన్ మరియు ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, మాజీ మంత్రి మరడాని రంగారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మావుళ్ళపల్లి పార్థసారథి, పూజారి నిరంజన్, దెందులూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు నున్న లక్ష్మణ్ బాబు, పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుకే సాధ్యం

◆ వేమిరెడ్డి దంపతుల సమక్షంలో 1500 మంది టిడిపిలో చేరిక





**కోవూరు,జూన్ 2,(నవభూమి)::**ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పేదల గడప దాకా చేర్చే బాధ్యత తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు అందరూ పనిచేయాలని వేమిరెడ్డి దంపతులు పేర్కొన్నారు. బెల్లం వెంకయ్య నాయుడు ఆధ్వర్యంలో 1500 మందిపైగా వైసిపి నాయకులు వేమిరెడ్డి దంపతుల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొడవలూరు మండలం కమ్మపాళెం చేరుకున్న వేమిరెడ్డి దంపతులను తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అఖండ స్వాగతం పలికారు. వైసిపి నాయకులు బెల్లం వెంకయ్య నాయుడు,గరిక మస్తానయ్య,ధర్మారెడ్డి పాళెం ఎంపీటీసీ ఉరుటూరు శేషమ్మ, కమ్మపాళెం సర్పంచ్ చౌటూరు లక్ష్మయ్య,రెడ్డిపాళెంకు చెందిన వైసిపి నాయకులు నీలకంఠం శ్రీధర్ రెడ్డి,కమ్మపాళెం ఎంపీటీసీ పీరం అరుణకుమారి,రామన్నపాలెం సర్పంచ్ కాకి శ్రీనివాసులు,తదితర నాయకులకు వేమిరెడ్డి దంపతులు తెలుగుదేశం కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మంచోళ్ళు వైసిపిలో వుండలేరన్నారు. దైవ నిర్ణయం మేరకే తాను తెలుగుదేశం పార్టీలో చేరానన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్టాన్ని అభివృద్ధి చేయగల సమర్ధత చంద్రబాబు నాయుడు గారికే వుందన్నారు. చంద్రబాబు నాయుడు సంక్షేమ పాలనకు ఆకర్షితులై రాష్ట వ్యాప్తంగా ప్రజలు టిడిపి వైపు చూస్తున్నారన్నారు. పాత కొత్త నాయకుల మధ్య సమస్యలేమైనా ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులకు హితోపదేశం చేశారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు,లోకేష్ బాబు సంక్షేమ విధానాలకు ఆకర్షితులై వైసిపి వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరిన నాయకులకు ధన్యవాదాలు తెలియచేసారు. ప్రజలు ప్రభుత్వానికి మధ్య నాయకులు వారధిగా వుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తన పట్ల నమ్మకం వుంచి తన వెంట రాజకీయ ప్రయాణం చేస్తున్న నాయకులకు అండగా వుంటానన్నారు. గతంలో కోవూరులో కేవలం నలుగురు మాత్రమే అధికారం చెలాయించారని తన హయాంలో ప్రతి గ్రామ నాయకుడు నేరుగా అధికారుల వద్దకు వెళ్లి పనులు చేయించుకునే స్వేక్ష ఉందన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజలతో మమేకమై పని చేసే నాయకులకు తాను అండగా వుంటానన్నారు. తన ఎన్నికల నినాదమైన అవినీతి రహిత కోవూరు నినాదంలో నాయకులు భాగస్వాములు కావాలని కోరారు. సహజ వనరులు, ఇఫ్కో, మిధాని లాంటి పారిశ్రామిక సంస్థలున్న కొడవలూరు మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా వైసిపి నుంచి టిడిపిలోకి చేరిన బెల్లం కొండయ్య మాట్లాడుతూ తాను ఎన్నికలలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సహకరించక తప్పు చేశానని,తనను క్షమించాలని కోరారు. తన జీవితాంతం ప్రజలకు నిస్వార్ధ సేవ చేస్తున్న వేమిరెడ్డి అడుగు జాడల్లో నడుస్తానన్నారు. టిడిపిలో చేరిన పలువురు నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అభివృద్ధి విధానాలు,వేమిరెడ్డి దంపతుల నిస్వార్ధ సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై టిడిపిలో చేరుతున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు మండల టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు,బుచ్చిరెడ్డి పాళెం టిడిపి అర్బన్,రూరల్ టిడిపి అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు,బెజవాడ జగదీష్,విడవలూరు టిడిపి మండల అధ్యక్షులు శ్రీహరి రెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి,కోడూరు కమలాకర్ రెడ్డి,జొన్నవాడ ఆలయ మాజీ ఛైర్మెన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు,మోర్ల మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దెందులూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మోతుకూరి నానిబాబు జన్మదిన వేడుకలు







**దెందులూరు జూన్ 2 నవభూమి :**దెందులూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దెందులూరు మాజీ వైస్ ఎంపీపీ, శ్రీరామావరం గ్రామ ముద్దుబిడ్డ మోత్కూరి శోభన్ బాబు (నాని) జన్మదిన వేడుకలు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పెరుగు గూడెం గ్రామం మాజీ సర్పంచ్ యలమర్తి శీను బాబు, జోగన్నపాలెం సాహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు డాక్టర్ పసుమర్తి మధుబాబు, క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి, బొడ్డేటి మోహన్ బాబు ఇప్పిలి వెంకటేశ్వరరావు ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో దెందులూరు నియోజకవర్గం తెలుగు మోతుకూరి నాని బాబు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

### బాపట్ల అసోసియేషన్

# నూతన కమిటీ సభ్యులకు తాండ్ర శుభాకాంక్షలు





**బాపట్ల-నవభూమి :** నూతనంగా ఏర్పడిన బాపట్ల అసోసియేషన్ కమిటీ సభ్యులకు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో బాపట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘానికి ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకోబడిన సందర్భంగా ఇప్పటి వరకూ తాను నిర్వహించిన బాపట్ల అసోసియేషన్ అధ్యక్షుని హోదాతో పాటు కమిటీ మొత్తానికి ఎన్నికలు నిర్వహించి సరికొత్త ఉత్తేజాన్ని నింపుతూ సమర్థత సామర్థ్యం కలిగిన నూతన కమిటిని ఎన్నుకోవటం సంతోష దాయకం అని తెలియ జేశారు. పదవులు పొందిన వారు అలంకార ప్రాయానికి మాత్రమే అనుకోకుండా మాజీ సైనికుల , కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం పాటుపడాలి అని హితవు పలికారు. బాపట్ల ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా పుట్టా ఆది శేషా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా సి హెచ్ వి కృష్ణా రావు, జనరల్ సెక్రటరీ గా షేక్ మొహినుద్దీన్, జాయింట్ సెక్రటరీ గా పీతా సారధి , కోశాధికారి గా పువ్వాడ యల్లమంద లు ఎన్నుకోబడినట్లు రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. నూతన కమిటీ సభ్యులకు ఏ విధంగా అసోసియేషన్ ను ముందుకు తీసుకెళ్లాలి, ఆపదలో ఉన్న మాజీ సైనికుల ను ఆదుకునే విషయాల పై, మాజీ సైనికులకు , మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు అందించ వలసిన సహాయాలు , పలు సంక్షేమ కార్యక్రమాల పై రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర దిశా నిర్దేశం చేశారు. నూతన కమిటీ సభ్యులను పూలమాలలతో సత్కరించి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘానికి మద్దతు జేసిన బాపట్ల జిల్లా లోని మెజారిటీ అసోసియేషన్ లను ఏకం చేసి త్వరలోనే తాను ఇప్పటి వరకు నిర్వహించిన జిల్లా అధ్యక్షుని పదవి తో పాటు నూతన జిల్లా కమిటీకి కూడా త్వరలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించి కొత్తగా జిల్లా కమిటీని కూడా ఎన్నుకోవటం జరుగుతుంది అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. నూతనంగా ఏర్పడిన బాపట్ల అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి తో పాటు కమిటీ సభ్యులు అందరూ మాజీ సైనికుల సంక్షేమానికి కట్టుబడి, మాజీ సైనికులకు , కుటుంబ సభ్యులకు భరోసానిస్తూ మాజీ సైనికుల అభివృద్ధికి తమ వంతు శాయశక్తులా కృషి చేస్తాం అని తెలియ జేయటంతో హర్షాతిరేకాలు తెలిపి భారతమాతకు జేజేలు పలికారు. కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు గా నియమింపబడిన తోట దుర్గా రావు, ఆడిట్ మెంబర్లు గా నియమింపబడిన షేక్ నిజాముద్దీన్, బక్క రామకృష్ణా రెడ్డి, మునిపల్లె శ్రీనివాసరావు, సీనియర్ మహిళా సభ్యురాలు మాధవిలత తో పాటు భారీ సంఖ్యలో మాజీ సైనికులు మరియు వీర నారీమణులు పాల్గొన్నారు.

## దెందులూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మోతుకూరి నానిబాబు జన్మదిన వేడుకలు

**దెందులూరు జూన్ 2 నవభూమి :**తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు దెందులూరు మాజీ వైస్ ఎంపీపీ, శ్రీరామావరం గ్రామ ముద్దుబిడ్డ మోత్కూరి శోభన్ బాబు (నాని) జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ యువ నేత ఉండ్రాజవరం గ్రామానికి చెందిన యూనిట్ ఇంచార్జ్ బై రాంప్రసాద్, తెలుగు యువత నాయకుడు ఎర్నేటిపండు, పలు టిడిపి నాయకులు మోతుకూరి నాని బాబుకు బొకేనా అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పెరుగు గూడెం గ్రామం మాజీ సర్పంచ్ యలమర్తి శీను బాబు, జోగన్నపాలెం సాహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు డాక్టర్ పసుమర్తి మధుబాబు, క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి, బొడ్డేటి మోహన్ బాబు ఇప్పిలి వెంకటేశ్వరరావు ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో దెందులూరు నియోజకవర్గం తెలుగు మోతుకూరి నాని బాబు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.



నవభూమి
www.navabhoomi.in
7 | విజయవాడ
మంగళవారం
03,జూన్2025

## మాజీ ఎమ్మెల్యేతో మంత్రి స్వామి సంభాషణ



**కొండపి-నవభూమి:** కె.ఉప్పలపాడు గ్రామంపై తనకు ఎప్పుడూ చిన్నచూపులేదని, దివంగత మంత్రి దామచర్ల ఆంజనేయులు హయంలో గ్రామంలో శివాలయం నిర్మించడంతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, తర్వాత తన హయంలోనే సీసీరోడ్లు, తారురోడ్లు వేశామని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖామంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం గ్రామంలో రేషన్ షాపు ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన సభలో మాజీ ఎమ్మెల్యే గుండపనేని అచ్యుత్‌కుమార్ గ్రామంలోని పలు సమస్యలను ప్రస్తావించి పరిష్కరించాలని సూచించారు. గ్రామంలో ఎప్పుడూ టీడీపీకి మెజార్టీ రావడం లేదని అందువల్లనే మంత్రి గ్రామాన్ని చిన్నచూపు చూస్తున్నారని అచ్యుత్‌కుమార్ సభలో అన్నారు. అనంతరం మంత్రి స్వామి మాట్లాడుతూ 2014-19లో గ్రామం నుంచి రెండు కోట్ల రూపాయలతో చిర్రికూరపాడు గ్రామానికి తారురోడ్డు వేశామన్నారు. అయినా తర్వాత ఎన్నికల్లో రెండు గ్రామాల్లో మెజార్టీ రాలేదని గుర్తు చేశారు. అదేకాలంలో గ్రామంలో లక్షల రూపాయలతో సిమెంటు రోడ్లు శ్మశానవాటికలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. దివంగత మంత్రి దామచర్ల ఆంజనేయులు హయంలో, తర్వాత తన హయంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. వైసీపీ పాలనలో గ్రామంలో ఏ పనీ జరగలేదని మంత్రి అన్నారు. పార్టీకి, తనకు మెజార్టీలు రాకపోయినా తనకు ఓటు వేసిన వారికైనా న్యాయం చేయాలి కదా? రోడ్లపై ఓట్లు వేయనివారు ఎక్కువ మంది నడిచినా, తక్కువ మంది తనకు ఓటు వేసినవారు నడిచినా తాను ఆ విషయాన్ని పట్టించుకోనన్నారు.

## భీమడోలు పంచాయతీ పరిధిలో యోగాంధ్రపై పోటీలు

### యోగా ఆసనాలపై జూనియర్ విభాగంలో పోటీలు





**దెందులూరు జూన్ 2 నవభూమి :**ప్రతి ఒక్కరూ చెడువ్యసాల జోలికి వెళ్లకుండా తగినంత వ్యాయామం చేస్తూ మంచి పోషకాహారం తీసుకుంటూ యోగా చేస్తూ మంచి జీవన విధానంలో మనిషి జీవనం కొనసాగించాలని ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు పంచాయతీ కార్యదర్శి తనుజా అన్నారు. సోమవారం భీమడోలు పంచాయతీ పరిధిలోని 10 నుండి 18 సంవత్సరాల వయసులోపు కలిగిన వారికి యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగాసనాలలో జూనియర్ విభాగంలో పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో సూర్య నమస్కారము తో పాటు ప్రాణాయమం,, మెడిటేషన్ పై పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి భీమడోలు పంచాయతీ కార్యదర్శి బి తనుజా వారిని అభినందించి బహుమతులను అందజేశారు.

## విద్యాలయాలు జ్ఞానం పంచే సరస్వతి నిలయాలు కావాలి

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




**కోవూరు,జూన్ 2,(నవభూమి)::**విద్యను వ్యాపారంగా కాక,ఒక సేవగా చూడాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కొడవలూరు మండలం రాజుపాళెం సమీపంలో జీవన జ్యోతి జూనియర్ కళాశాల ప్రారంభోత్సవంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని.. జీవనజ్యోతి జూనియర్ కాలేజ్ చైర్మన్ వై అమర్నాథ్ రెడ్డి,జూనియర్ కాలేజ్ డైరెక్టర్ వై ప్రశాంత్ కుమార్ రెడ్డి,కాలేజ్ ప్రిన్సిపాల్ అనిల్, ఏవో ఓబులేష్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ పరిధిలోని రాజుపాళెంలో జీవన జ్యోతి జూనియర్ కళాశాల ప్రారంభం కావడం ఈ ప్రాంత విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా వుంటుందన్నారు.విద్య అనేది మనిషి జీవితాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధమన్నారు.ఈ జూనియర్ కళాశాల ద్వారా రాజుపాళెం పరిసర ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యా సౌకర్యాలు అందుబాటులోనికి రానున్నాయి.విద్యార్థులను పాఠ్య పుస్తకాలకే పరిమితం చేసి చదువుకునే యంత్రాల్లా కాకుండా క్రీడా నైపుణ్యాలలో శిక్షణ యిచ్చి వారి ప్రతిభను ప్రోత్సహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జీవన జ్యోతి జూనియర్ కళాశాల సిబ్బందితో పాటు టిడిపి నాయకులు బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘోరంగా విఫలమైన సూపర్ సిక్స్

### కూటమి ప్రభుత్వంపై సీపీఐ అసంతృప్తి

### ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేత

**కుక్కునూరు విలేఖరి(నవభూమి) జూన్ 2 :-** ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సీపీఐ కుక్కునూరు మండల సమితి కార్యదర్శి కొన్నెలక్ష్మయ్య ఆరోపించారు.సోమవారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల సమయంలో లేనిపోని హామీలతో అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సూపర్ సిక్స్ పథకాల అమలు పై కూటమి ప్రభుత్వానికి ఊసేలేదని ఘాటుగా విమర్శించారు.గత ఏడాది దీపావళి పండుగ రోజున ప్రవేశపెట్టిన ఉచిత గ్యాస్ పథకం క్షేత్రస్థాయిలో అమలుకావడం లేదని కూటమి ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.లబ్ధిదారులకు సబ్సిడీ నోచుకోక తీవ్ర అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.కాగా తల్లికి వందనం,మహిళలకు ఉచిత బస్సు వంటి పథకాల అమలు రేపు మాపు అంటూ కూటమి ప్రభుత్వం కాలం వెళ్లబుచ్చుతుందని ఆరోపించారు.సూపర్ సిక్స్ పథకాలన్నీ ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కాగా ఉపాధి హామీ పని దినాల పెండింగ్ బకాయిలను సత్వరమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.అలాగే రాబోయే వర్షాకాలం దృష్ట్యా సంభవించే గోదావరి వరద ముంపుపై అధికారులు సమీక్ష నిర్వహించి,వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ముంపు ప్రజలను సురక్షిత ప్రాంతాల తరలింపుకు చర్యలు చేపట్టాలని కొన్నెలక్ష్మయ్య కోరారు.అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కుక్కునూరు ఎమ్మార్వో రమేష్ బాబుకి అందజేశారు.ఈ కార్యక్రమంలో వరకా శ్యామల,వరసాపాపారావు, దేవయ్య పాల్గొన్నారు.



## యోగ ఉపాధి కూలీల ఆకలి తీరుస్తుందా ?



**మాడుగుల జూన్ 3 నవభూమి :**యోగ ఉపాధి కూలీలు ఆకలి తీరుస్తుందా యోగ రైతులకు పండించిన పంటకు మద్దతు ధర ఇస్తుందా , యోగ కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తుందా! యోగ నిరుద్యోగుల సమస్య పరిష్కారం చేస్తుందా! యోగ విద్యా వైద్యం మౌలిక సదుపాయాలు కల్పిస్తుందా!యోగ అదిక ధరలు తగ్గిస్తుందా!యోగ ధళితులు గిరిజనులు సమస్యలు పరిష్కారం చేస్తుందా! యోగ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటి కరణను ఆపుతుందా! యోగతో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా, వస్తుందా! ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు సమస్యలు పరిష్కారం చేస్తుందా! ఇలా దేశంలో అనేక సమస్యలు,ఉండగా మోదీ ప్రభుత్వం ప్రజలు ద్రుష్టిని పక్కకు మళ్లిస్తుంది అంతటితో ఆగలేదు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ యోగా ఒక్కటే సర్వరోగ నివారిణి అన్నట్లుగా నమ్మ బలుకు తుంది ఇందులో భాగంగానే ఏటా యోగా కార్యక్రమాలకు పిలుపు నిచ్చిన కేంద్రం ఈఏడాది మే 21 నుంచి జూన్ 21వరకు నెల రోజుల పాటు యోగా కార్యక్రమాలు నిర్వ హించాలని పిలుపునిచ్చింది. అంతే తడువుగా రాష్ట్రం లోని టిడిపి కూటమి ప్రభుత్వం,ఎద్దు ఈనిందంటే దూడను కళ్లంలో కట్టేయ మన్నట్లుగా కేంద్రం.ఇలా పిలుపు నిచ్చిందో లేదో వెంటనే యోగాంధ్ర అంటూ ప్రకటించింది. కార్యక్రమం ముగింపు సందర్భంగా ఈ నెల 21న ఏకంగా ప్రధాని నరేంద్ర మోదీన విశాఖపట్నం వస్తాను.రోజు రెండు లక్షల మందితో యోగాసనాలు వేయించాలని లక్ష్యం కూడా పెట్టే సుకున్నారు. ముందూ మునువు ఇటువంటి కార్యక్రమాలు చేశావా? అంటే ఇటువంటివేమీ లేదనే చరిత్ర చెబుతోంది వ్యాయామంపై ప్రభుత్వానికి అంత చిత్తశుద్ధి ఉంటే, పాఠశాలల్లో వ్యాయామం ఉపాధ్యాయులను నియమించేది పనిచేయ కుండా క్రమబద్ధీకరణ పేరుతో పోస్టులనే లేపేసింది. అయినా, యోగాను ఎందుకు ఇంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నా రంటే ప్రధాని మోడీని ప్రసన్నం చేసుకోవడానికి ప్రభుత్వం తహతహలాడుతోందని అర్థమౌతుంది యోగను అంతలా నిర్వహించాలంటే మరి జనం రావాలి కదా? ఇందుకు కూటమి పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు వారి కార్యకర్తలు విభాగం ముందుకు వచ్చే అవకాశం లేదు ఎందుకంటే వారికి తెలుసు యోగా అనేది సర్వరోగ నివారిణి కాదని ఇందుకోసం వైద్యారోగ్య శాఖ సూచనలు, సలహాలు ఉన్నాయని, ఇదంతా ముసుగులో బిజెపి చేస్తున్న మత ప్రచారమని.కాబట్టి ప్రధాని నుంచి ప్రశంసలు పొందాలంటే సామాన్య ప్రజానీకాన్ని నమ్మబలకాలి. శిక్షణలు విశాఖపట్నం వచ్చిన రోజు పెద్ద ఎత్తున జనం కదిలేందుకు ఉవకాశం ఉంటుంది. ఇందుకోసం మన జిల్లా అధికార యంత్రాంగం పడరాని పాట్లు పడుతోంది.ఒకటి రెండూ కాదు సుమా! కొన్ని శాఖల అధికారుల సమన్వయంతో యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఎంతో మంది ఉన్నతాధికారులపు సమన్వయర్తగా నియమించారు. ఇప్పటికే యోగాంధ్ర, యోగా స్ట్రీట్ పేరిట గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా యోగా శిక్షణలు, ర్యాలీలు నిర్వహిస్తున్నారు. చివరికి వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు కూడా నిర్వహిస్తున్నారు, అధికార పార్టీల నాయకులు, కార్యకర్తలు యోగాసనాలకు ముందుకు రాలేదో? ఏమో మరి, యోగాసనాలకు మించి రెక్కలు ముక్కలు చేసుకుని ఉపాది కూలీలు వేల మందితో యోగాసనాలు నిర్వహించేందుకు రెడీ అవుతున్నారు. ఈ నేపథ్యంలో కొద్ది రోజులుగా ఉపాది పనుల పర్యవేక్షణ కన్నా ఈ కార్యక్రమం నిర్వహణే ప్రాధాన్యత అంశంగా మారిపోయింది.యోగా ప్రదర్శనల కోసం అధికారుల తిప్పలు ఈ విధంగా ఉంటే, కేంద్రంలోని బికన ప్రభుత్వం అజెండా వేరుగా ఉంది. బిజెపీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, ముఖ్యంగా విద్య వైద్య రంగాల ప్రయివేటీకరణపై ప్రశ్నించే ఖర్మ సిద్ధాంతం జనానికి ఎక్కించాలి. ఓంకార పాదంతో మొదలు పెట్టే యోగా ముసుగులో మత ప్రచారం చేయడం చాలా సులువుగా ఉంటుంది. సరిగ్గా బిజెపి, దాని మాళ్ళ సంస్థ ఆర్ఎస్ఎస్ కు కావాల్సింది కూడా అవే ప్రజలంతా యోగాసనాల్లో ఉంటే, వైద్యరంగాన్ని కార్పొరేట్ చేతుల్లో 'పట్టడం కూడా సులువే స్వామికార్యంతోపాటు స్వకార్యం అన్నట్టుగా ఇప్పటికిప్పుడు వైద్యరంగం ప్రభువేటీకరణ పై వ్యతిరేకతను తగ్గించు కోవచ్చు. భవిష్యత్తులో ఖర్మ సిద్ధాంతం లోకి ప్రజలను నెట్టెసి ప్రత్నసమే ఈ యోగ సిద్ధాంతం తప్ప మరోకరు కాదు అన్నది ప్రజలు అర్థం చేసుకోవాలని వెంకన్న పేర్కొన్నారు.

## పీజీఆర్ఎస్‌పై అధికారులు ఆడిట్ చేయాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





**బాపట్ల -నవభూమి:**పీజీఆర్ఎస్ పై అధికారులు ఆడిట్ చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతిపత్రాల రూపంలో కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 142 అర్జీలు నమోదయ్యాయి. తన పరిధిలోని వాటికి జిల్లా కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపారు. కొన్నిటికి పరిశీలన, మరికొన్నింటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పీజీఆర్ఎస్ లో నమోదైన ప్రతి అర్జీని క్షుణ్ణంగా చదివి, అధికారులు వాటిని పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు. సమస్య పరిష్కారమైతే అర్జీదారులకు లిఖిత పూర్వకంగా ధృవీకరణ పత్రాలను ఇవ్వాలన్నారు. తెలుగు భాషలోనే వాటిని జారీ చేయాలన్నారు. పరిష్కారమైన వాటిని నిబంధన ప్రకారం ఫోటోలతో అప్లోడ్ చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. ఈనెల 7వ తేదీ వరకు క్విజ్, వక్తృత్వ, తదితరమైన 15 రకాల పోటీలు నిర్వహించాలన్నారు. 9వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జిల్లా స్థాయిలో కళాశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించాలన్నారు. విజేతలైన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలు జిల్లాలో జయప్రదంగా నిర్వహించాలన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనపై ప్రజలలో అవగాహన కల్పిస్తామన్నారు. నెల రోజులు పాటు అవగాహన కార్యక్రమాలు జిల్లాలో ఉంటాయన్నారు. అనుమానం ఉన్న వారంతా పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. అదే క్రమంలో మలేరియా నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు చైతన్యవంతులు కావాలన్నారు. ప్రస్తుతం కోవిడ్ కేసులు బాపట్ల జిల్లాలో నమోదు కాలేదన్నారు. అయినప్పటికీ ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందండి

◆ గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో యోగాంధ్ర- 2025.....5వేల మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం







**గుడివాడ- నవభూమి :జూన్ 02:**ప్రతి రోజు యోగా చేసి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని, యోగ ప్రాముఖ్యతపై నేటి యువతరం అవగాహన కలిగి ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో యోగాంధ్ర %-%2025 కార్యక్రమాలు మంగళవారం ఉదయం ఘనంగా జరిగాయి. సందడి వాతావరణంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో ఐదువేల మందికి పైగా ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో పాటు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు తదితర అధికార ప్రముఖులు యోగాంధ్రలో పాల్గొని ఆసనాలు వేస్తూ... యోగా ప్రియులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభా వేదికపై గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... యోగా విశిష్టతను ప్రజలందరికీ తెలియజేసేలా గుడివాడలో ఇంత పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమం జరగడంపై హర్షం వ్యక్తం చేశారు. వేడుకల్లో వేలాదిగా పాల్గొన్న ప్రజలకు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలియజేశారు.యోగ మన పూర్వీకులు మనకు ఇచ్చిన గొప్ప వజ్రాయుధమని, దీనిని మన జీవన శైలిలో భాగం చేసుకోవడం ద్వారా మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవచ్చన్నారు.యోగాకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే ఉద్దేశంతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2014 జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంను ప్రారంభించడం జరిగిందన్నారు. ఎంతో విశిష్టత కలిగిన యోగాపై నేటి యువతరం అవగాహన కలిగి ఉండాలని సూచించారు.యోగాను ఒక నెల రోజులు పాటు క్రమం తప్పకుండా సాధన చేస్తే, తర్వాత నుంచి అది నిరంతర ప్రక్రియగా మారుతుందని, ఆ లక్ష్యం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నెలరోజుల పాటు నిర్వహిస్తోందన్నారు.జిల్లా కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటికి రాష్ట్ర ప్రజలందరికీ యోగా ప్రాముఖ్యతను తెలియజెప్పి, యోగాను వారి జీవనశైలిలో భాగస్వామ్యం చేసే లక్ష్యంతో నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు.అనంతరం కలెక్టర్ బాలాజీ ఇతర అధికార ప్రముఖులను ఎమ్మెల్యే రాము శాలువాలతో గౌరవ సత్కారం చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించిన యోగా దిమ్ వీడియో ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ శ్రీ చంద్రశేఖర రావు, గుడివాడ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం, గుడివాడ డిఎస్పి ధీరజ్ వినీల్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పెద్ద సంఖ్యలో యువత, వివిధ స్వచ్ఛంద సామాజిక సంస్థల సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, వేలాదిగా ప్రజలు పాల్గొన్నారు.

## 32వ వార్డు టిడిపి అధ్యక్షుడుగా అడే వంశీ



**బాపట్ల -నవభూమి :**ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మందపాటి ఆంధ్రేయ ఆధ్వర్యంలో పట్టణంలోని 32 వ వార్డు టిడిపి అధ్యక్షుడిగా అడే వంశీ, ఉపాధ్యక్షులుగా నర్రా వెంకటరావులను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కూచిపూడి శ్యాంసుందర్, అల్లం గోపి, ఫరీద్, దారా అశోకు, సలగల రాజా, ఐయినంపూడి శాలెం రాజు, జాన్సన్, జోగి వేణు, దగ్గు మల్లి శామ్యూల్, దాట్ల నరేష్ ,పండు, బిల్లా అంకుల్, బిల్లా యేషాయ్య, కొలగాని శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 4న అనంతపురం-బెంగళూరు రైలు ప్రారంభోత్సవం

### అనంతపూర్ పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం, జూన్ 02 : నవభూమి :**అనంతపురం ప్రజల చిరకాల కోరిక అనంతపురం %-% బెంగళూరు రైలు సేవకు కేంద్ర రైల్వే శాఖ ఆమోదం తెలిపింది. ఈ రైలు సేవ ఆమోదం మన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ నిరంతరం చేసిన కృషికి ఫలితంగా సాధ్యమైంది. ఈ నూతన రైలు సేవను జూన్ 4, 2025 (బుధవారం) నాడు మధ్యాహ్నం 1:30 గంటలకు పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అనంతపురం రైల్వే స్టేషన్లో ఘనంగా ప్రారంభించనున్నారు. ఈ రైలు అనంతపురం నుండి ప్రతిరోజూ మధ్యాహ్నం 2:10 గంటలకు బెంగళూరుకు బయలుదేరుతుంది. ఈ సేవ రెండూ నగరాల మధ్య రవాణా సౌలభ్యాన్ని పెంచి, ప్రజలకు ప్రయాణంలో మరింత సౌకర్యాన్ని అందించనుంది.ఈ రైలు ప్రారంభానికి కావలసిన అనుమతులు మంజూరు చేయడంలో సహకరించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి, వి. సొమ్మన్నకి, అలాగే దక్షిణ మధ్య మరియు దక్షిణ పశ్చిమ రైల్వే జోన్ జనరల్ మేనేజర్‌లకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ అభివృద్ధి అనంతపురం ప్రాంత ప్రజలకు ప్రయాణ సౌలభ్యం కల్పించడంతో పాటు ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దోహదపడనుందని ఎంపీ తెలిపారు. ఈ రైలు ముఖ్యంగా సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కేవలం 50 రూపాయల టికెట్ ధర తో బెంగుళూరుకు చేరుకోవచ్చు. చిరు ఉద్యోగులకి, ఉద్యోగ అన్వేషణలో వున్న నిరుద్యోగులకు, వ్యాధి గ్రస్తులు మెరుగైన వైద్యం కోసం బెంగుళూరులోని ఆసుపత్రికి వెళ్లి రావటానికి ఈ రైలు ఎంతో సౌకర్యంగా వుంటుంది.

## కాలువ పూడికతీత పనులు పది రోజుల్లో పూర్తి చేయాలి: కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం. జూన్ 2.నవభూమి ప్రతినిధి:** గోదావరి డెల్టా కాలువలు మూసివేత సమయంలో చేపట్టిన షట్టర్ రిపేర్లు కాలువ పూడితీత పనులు పది రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ మహేష్ కుమార్ జలవనుల డ్రైనేజీ విభాగపు ఇంజనీర్లను ఆదేశించారు. సోమవారం అమలాపురం కలెక్టరేట్లో సంబంధించిన ఇంజనీర్లతో సమావేశం నిర్వహించారు మరమ్మతు పనులు గుర్రపుడెక్క, పూడిక తీత పనులు పై సమీక్షించారు నియోజకవర్గాల వారీగా మంజూరైన పనులను త్వరతగతిన పూర్తి చేసి కాలువలలో చిట్టచివరి ఆయుకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు వేకోనాలని అలాగే డ్రైనేజీలో మురుగునీరు చివర వరకు పారేలా చర్యలు. పంటలకు ఎటువంటి ముంపు వాటిల్లకుండా చర్యలు చేపట్టాలన్నారు ఐదు లక్షలు అంచనా వ్యయంతో చేపట్టిన మేజర్ పనులను నీటి వినియోగదారుల సంఘాల ప్రాజెక్టు కమిటీలకు చిన్న పనులను డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు నామినేషన్ పద్ధతు నా కేటాయించాలన్నారు రైతులకు రానున్న ఖరీఫ్ సీజన్లో ఎటువంటి సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మురుగనీరు వల్ల పంటల ముంపు కాకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో జన ఓనరుల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ బి శ్రీనివాసరావు డ్రైనేజీ డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ కిషోర్ డివిజనల్ సహా ఇంజనీర్లు పాల్గొన్నారు.

## జిల్లాను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి: కలెక్టర్ వినోద్ కుమార్




**అనంతపురం జూన్ 02 నవభూమి :**అనంతపురము ను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి . ఐఏఎస్ గారు సంబంధిత అధికారులకు పిలుపునిచ్చారు. గుత్తి లో సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే లో టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమానికి సంబందించిన కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు . అనంతరం మాట్లాడుతూ జిల్లాలో టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం జూన్ రెండో తేదీన ప్రారంభం అయిందని తెలియపరిచారు . ఇంటెన్సిఫీడ్ టీబీ ప్రచారానికి , పంచాయతీరాజ్, డి ఆర్ డి ఎ పి డి ,మెప్మా పీడీ వంటి అన్ని ఇతర విభాగ అధికారులు ఈ జాతీయ ప్రాధాన్యత చొరవతో చురుకుగా పాల్గొని సమర్థవంతగా అమలుచేయాలి అన్నారు .ఈకార్యక్రమములో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ,జిల్లా వైద్యశాఖఅధికారి డాక్టర్ ఈ బి దేవి , జిల్లా లెప్రసి ఎయిడ్స్ , టీబీ అధికారిని డాక్టర్ అనుపమ జేమ్స్, ఇతర శాఖ ల జిల్లా అధికారులు , టీబీ సహాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మోద కొండమ్మ మాల ధారణ దీక్షలు



**మాడుగుల జూన్ 3 నవభూమి :**మాడుగుల : ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం మాడుగుల ఇలవేల్పు అయినటువంటి శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారి జాతర పురస్కరించుకొని ప్రతి ఏడాది వలే ఈ ఏడాది కూడా అనేక మంది భక్తులు అమ్మవారి మాల ధారణ దీక్ష చేపట్టారు.అమ్మవారి నెల రోజులు దీక్ష అనంతరం శతకం పట్టు వద్ద ఆదివారం ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దీక్ష చేపట్టిన మాతలు రాత్రి గ్రామ పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించి అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు.అనంతరం అమ్మవారి దర్శనం చేసుకుని దీక్ష విరమించారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు , కమిటీ సభ్యులు ఎస్.శ్రీనివాసరావు దీక్షాదారులు తదితరులు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
8 | విజయవాడ
మంగళవారం
03,జూన్2025

# ఘనంగా దుగ్గిరాల గోపాలకృష్ణయ్య 136వ జయంతి

**బాపట్ల – నవభూమి :** దుగ్గిరాల గోపాలకృష్ణయ్య 136వ జయంతి సందర్భంగా సోమవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి టౌన్ సిఐ రాంబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ రాంబాబు మాట్లాడుతూ ఉద్యమకారుడు చీరాల పేరాల ఉద్యమంలో చురుకుగా పాల్గొని బడుగు బలహీన వర్గాల హక్కుల కొరకు పోరాడిన మహా గొప్ప వ్యక్తి దుగ్గిరాల గోపాలకృష్ణ అన్నారు. స్వాతంత్రోద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి,ఆంధ్ర గాంధీగా ఖ్యాతి కెక్కారన్నారు. దేశంలోనే మొట్టమొదటి సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ఆయన ప్రారంభించి అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శిగా ఎంపికైన తొలి ఆంధ్రుడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య అని రామదండును ప్రారంభించి,ప్రజలను జాగృతం చేశారన్నారు. చీరాల పేరాల ప్రజలను 11నెలల పాటు ఏకతాటిపై నడిపించిన ఆయన త్యాగం నిరుపమానమైనదని దుగ్గిరాల గోపాలకృష్ణయ్య బాపట్ల తాసిల్దార్ కార్యాలయంలో పనిచేయడం స్ఫూర్తిదాయకమన్నారు. నేటి యువత ఆయను స్ఫూర్తిగా తీసుకోని ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడలలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు,తహసీల్దార్ కార్యాలయ సూపరింటెంటెండ్ సీతా భవానీ,పశువుల డాక్టర్ సాహిత్య,ఇంజనీర్లు




భరద్వాజ,ప్రసాదరావు,యేసయ్య, సిబ్బంది త్రివేణీ,కోటేశ్వరరావు, సాంబశివరావు, మాజీ ఆర్మీ అధికారి జె.జోసెఫ్ పాల్గొన్నారు.

# పుస్తకావిష్కరణలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రశంస



**అనంతపురం, జూన్ 2 నవభూమి :** విభిన్న అంశాలపై ప్రతిభావంతమైన రచనలు చేసిన విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ పతికి రమేష్ నారాయణ బహు గ్రంథ రచయిత అని అనంతపురం అర్బన్ శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ ప్రశంసించారు. విద్యావేత్త, రచయిత, అనువాదకులు, సామాజికవేత్తగా ఆయన బహుముఖ సేవలందిస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. మహమ్మద్ ప్రవక్త జీవితం గురించి డా. రమేష్ నారాయణ రచించిన పుస్తకాన్ని సోమవారం రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు కె ఎం షకీల్ షఫీతో కలిసి దగ్గుపాటి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనంతపురం జిల్లాలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆయన కీర్తి గడించారని పేర్కొన్నారు. విద్య, సాహిత్య, సామాజిక, సాంస్కృతిక, చారిత్రక రంగాలపై రమేష్ నారాయణకు లోతైన అవగాహన ఉందన్నారు. 75 సంవత్సరాల వయసులో కూడా నిత్య చైతన్యశీలిగా సామాజిక బాధ్యతను నెరవేరుస్తుండటం స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, మాతృభాషా గిడుగు పురస్కారం, ఏపీ సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారని వివరించారు. జంతు శాస్త్రంలో పరిశోధన చేసి, శ్రీ సాయిబాబా జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ గా సుదీర్ఘ సేవలందించారని గుర్తు చేశారు. వైజ్ఞానిక సామాజిక శాస్త్రాలు, సాహిత్య విమర్శ గ్రంథాలు, తాత్విక గ్రంథాలు, జానపద వాఙ్మయం, ఆధునిక తెలుగు కావ్యాల అనువాదం, అనేక ఆంగ్ల అనువాదాలు, పాపులర్ సైన్స్ వ్యాసాలు, ఆకాశవాణి ప్రసంగాలు, అనంత జానపద గేయాల ఆంగ్లం వాదం వంటి రచనలు రమేష్ నారాయణ ప్రతిభకు నిదర్శనమన్నారు. పలు సాహిత్య సాంస్కృతిక సామాజిక చారిత్రక సంస్థలతో సుదీర్ఘ అనుబంధం కలిగిన రమేష్ నారాయణ శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డ్ మాజీ సభ్యులు కె ఎం సఫీవుల్లా, పలువురు ముతవల్లిలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# పర్యావరణంతో పాటు స్థానిక కొల్లేటి ప్రజల జీవనస్థితిగతులకు ప్రాధాన్యత



**దెందులూరు జూన్ 2 నవభూమి :**కొల్లేరులో పర్యావరణంతో పాటు స్థానిక కొల్లేటి ప్రజల జీవనస్థితిగతులకు సైతం కూటమి ప్రభుత్వం తగిన ప్రాధాన్యతీస్తుందని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తెలిపారు.కొల్లేరు అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి అధ్యక్షతన అమరావతిలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో సహచర ఎమ్మెల్యేలు , ప్రభుత్వ ఉన్నతాధికారులతో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల కొల్లేరులో నెలకొన్నటువంటి పరిస్థితుల నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానికంగా మత్స్యకార జీవనాన్నే ప్రధాన జీవనోపాధిగా జీవిస్తున్న కొల్లేరు ప్రజల స్థితిగతులను కూడా పరిగణలోకి తీసుకోవాలని వారందరికీ ఎటువంటి అభద్రతా భావాలు లేకుండా కూటమి ప్రభుత్వం అండగా నిలిచేలా చర్యలు చేపట్టాలంటూ ఇటీవల దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు కొల్లేటి ప్రజల సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం అమరావతిలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి దేశంలో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ , ఉంగుటూరు శాసనసభ్యులు పి ధర్మరాజు, కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

# డీసీసీబీ చైర్మన్‌ను సత్కరించిన ఎమ్మెల్యే బండారు



**మాడుగుల జూన్ 2 నవభూమి** :మాడుగుల : ఉమ్మడి విశాఖ జిల్లా డీసీసీబీ చైర్మన్ గా నియమితులైన కొన తాతారావు సోమవారం పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ పీలా శ్రీనివాసరావు తో కలిసి మాడుగుల నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు సేవ చేసే అవకాశం ఈ పదవి ఉపయోగపడుతుందని అన్నారు.రైతులకు మరింత మంచి చేయడానికి కృషి చేయాలని కోరారు.

# విద్యార్థులు వ్యాధుల పడకుండా ఉండేందుకే దోమల మందు పిచికారీ.....



**కోసిగి. జూన్2 (నవభూమి)** విద్యార్థినీ, విద్యార్థులు రోగాల బారిన పడకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ఆయా పాఠశాల్లోనూ, హాస్టళ్ల లోనూ దోమల మందు పిచికారీ చేసినట్లు ఆదోని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ మంజునాథ్ తెలిపారు. సోమవారంనాడు మండల కేంద్రమైన కోసిగి లోని ఏపీ మోడల్ స్కూల్ ,బీసీ హాస్టల్ మరియు కేజీబీవీ స్కూల్ నందు మలేరియా దోమల మందు పిచికారి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. బడి పిల్లలకు, హాస్టల్లో చదివే పిల్లలకు మలేరియా మరియు డెంగు వ్యాధులు దోమల ద్వారా వచ్చే వ్యాధుల నుండి రక్షణ కొరకు, ఈ దోమల మందు పిచికారి చేయడం జరిగిందని మంజునాథ్ తెలిపారు.. ఈ కార్యక్రమానికి ఆరోగ్య విస్తరణ అధికారులు ఎల్లప్ప మరియు శ్రీనివాసులు, పర్యవేక్షకులు రాముడు, మగ ఆరోగ్య కార్యకర్త మల్లికార్జున హాజరైనారు.

# ఆర్‌డిటి పరిరక్షణ కోసం తలారి రంగయ్య పాదయాత్ర

◆ 4న బెలుగుప్ప మండలం గొంచి తాండా నుంచి పాదయాత్ర ప్రారంభం ◆ 16 రోజులు పాదయాత్ర 209 కిలోమీటర్ల పాటు గ్రామాల్లో పర్యటన

**అనంత పురం జూన్ 02 నవభూమి బ్యూరో :**అనంతపురం జిల్లా అంటే కరువుకు మారుపేరు. ఈ జిల్లాలో అత్యల్పంగా వర్షాలు కురుస్తాయి. ప్రజలు కరువు కాటకాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో 1969లో డాక్టర్ విన్సెంట్ ఫెర్రర్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్టును అనంతపురం జిల్లాలో ఏర్పాటుచేసి జిల్లాలో కరువును రూపుమాపడానికి గత 55 సంవత్సరాల నుంచి ఆర్ డి టి సంస్థ ఎంతో కృషి చేస్తోంది. గత మూడు సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఫారెన్ కంట్రీస్ రెగ్యులేషన్ యాక్టు రద్దు చేయడంతో సంస్థకు నిధులు రాకుండా నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో అనంతపురం ఉమ్మడి జిల్లాలో ఆర్డిటి సంస్థ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అంతరాయం కలుగుతోంది. నిధులు రాకపోవడంతో ఆర్డిటి సంస్థ చేసే పేదలకు కావాల్సిన గృహ నిర్మాణాలు, పేద రోగులకు అందించే వైద్య సేవలు, పేద విద్యార్థులకు అందించే విద్య దూరం అవుతోంది. గత రెండు నెలల నుంచి ఆర్డిటి సంస్థకు నిధులు రాకపోవడంతో ప్రతిపక్ష పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు, ఎన్జీవో సంఘం నాయకులు ప్రతిరోజు ధర్నాలు, ఆందోళనలు చేపడుతున్నారు. అధికార పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు అనంతపురం జిల్లాలో ఆర్ డి టి సంస్థ ఉంటేనే పేద ప్రజలు అభివృద్ధి చెందుతారని అందువల్ల ఆర్ డి టి సంస్థకు ప్రతి సంవత్సరం ఇతర దేశాల నుంచి వచ్చే నిధులకు ఆటంకం కలిగించకుండా కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర హెూం శాఖామంత్రి అమిత్ షాకు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు పలువురు ప్రజా ప్రతినిధులు కేంద్ర పెద్దలను కలవడంతోపాటు లేఖలు కూడా రాస్తున్నారు. గత రెండు నెలల నుంచి అనంతపురం నగరంలోని కలెక్టరేట్ ఎదురుగా ఎన్జీవో సంఘం నాయకులు, ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టి కలెక్టర్ కు వినతి పత్రాలు అందించారు. అలాగే అనంతపురం ఉమ్మడి జిల్లాలోని




జర్నలిస్టులు జిల్లాలో ఆర్డిటి సంస్థకు నిధులు కేటాయించాలని ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేసి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అనంతపూర్ నగరంలో స్థానిక టవర్ క్లాక్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అలాగే జిల్లాలో ఆర్డిటి సంస్థ నుంచి లబ్ధి పొందిన లబ్ధిదారులు సైతం ధర్నాలు నిర్వహించి తమ వానిని ప్రసార మాధ్యమాల ద్వారా తెలియజేశారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో 63 మండలాల్లో ఆర్డిటి సంస్థ పేద ప్రజలకు లక్ష మందికి పక్కా గృహాలు నిర్మించడం జరిగింది. అలాగే జిల్లాలో బత్తలపల్లి, కనేకల్లు, కళ్యాణ్ దుర్గం పట్టణాల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటుచేసి లక్షల మందికి వైద్య సేవలను సంస్థ అందిస్తోంది. అనంతపురం జిల్లాలోని 63 మండలాల్లో గ్రామాల్లో సంస్థ పాఠశాలలను ఏర్పాటు చేయడంతో పాటు మౌలిక సదుపాయాలను కల్పించారు. ఆ సదుపాయాల ప్రజలందరికీ అందాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎస్ సి ఆర్ ఏ ని రద్దుచేసి రెన్యువల్ చేస్తే ఆర్డిటి సంస్థ చేపట్టే పనులు నిరంతరం కొనసాగుతాయని జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, జిల్లా ప్రజలు అంటున్నారు. ఈ నేపథ్యంలో అనంతపురం పార్లమెంటు మాజీ సభ్యులు, కళ్యాణ్ దుర్గం వైసిపి సమన్వయకర్త తలారి రంగయ్య ఆధ్వర్యంలో జూన్ 4 తేది నుంచి జూన్ 20వ తేదీ వరకు పాదయాత్ర చేయడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎస్ సి ఆర్ ఏ రద్దు చేయడం వల్ల అనంతపురం జిల్లాలోని ప్రజలు తీవ్రంగా నష్టపోతారని ఎస్ సి ఆర్ ఏ రెన్యువల్ చేసేంతవరకు తన పోరాటం ఆగదని స్పష్టం చేశారు. జూన్ 4వ తేదీ నుంచి బెలుగుప్ప మండలం గొంచి తాండ నుంచి



పాదయాత్ర చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ పాదయాత్రకు కళ్యాణ దుర్గం నియోజవర్గం లోని ప్రజలే కాకుండా ఉమ్మడి జిల్లాలోని ప్రజలు, ప్రజాసంఘాల నేతలు, మేధావులు, కుల సంఘాల నేతలు తరలి రావాలని పిలుపునిచ్చారు. 4 తేది ప్రారంభమయ్యే ఈ పాదయాత్ర జూన్ 20 తేదీకి ముగుస్తుంది. ముగింపు సభను కళ్యాణ దుర్గం పట్టణంలో నిర్వహిస్తున్నారు. దాదాపు 16 రోజుల్లో 209 కిలోమీటర్ల పాటు మాజీ ఎంపీ తలారి రంగయ్య పాదయాత్ర చేస్తున్నారు. మే మాసంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆధ్వర్యంలో 105 కిలోమీటర్లు వందలాది బైకులలో ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. జిల్లాలోని ప్రజలు, వైసిపి ప్రజాప్రతినిధులు ఈ ర్యాలీకి భారీగా తరలి వచ్చి ఆర్డిటి సంస్థ కోసం మద్దతు తెలిపారు. ఈ ర్యాలీ భారీ సక్సెస్ అయింది. ఆర్డిటి సంస్థ అనంతపూర్ జిల్లాలో కళ్యాణ్ దుర్గం నియోజవర్గంలో పురుడు పోసుకుంది. ఇక్కడి నుంచి ప్రారంభమైన ఆర్డిటి సంస్థ అనేక జిల్లాలలో పేద ప్రజల కోసం విస్తృతంగా సేవలు చేస్తోంది. ముఖ్యంగా అనంతపురం జిల్లా నే కాకుండా కర్నూలు, కడప, చిత్తూరు, ప్రకాశం, మహబూబ్ నగర్, ఖమ్మం, శ్రీశైలం తదితర ప్రాంతాల్లో ఆర్ టి డి సేవలు అందిస్తోంది. అనంతపురం జిల్లాలో 3000 మంది దాకా ఆర్డిటి సంస్థ లో ఉద్యోగులుగా ఉన్నారు. జిల్లాలో లక్షల మందికి ఆర్డిటి సంస్థ ఆసరాగా నిలుస్తోంది. మహిళా సాధికారత కోసం సంస్థ పరితపిస్తోంది. ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు ఆర్ డి టి సంస్థ చేస్తూ జిల్లాలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తోంది. ఈ సంస్థ పరిరక్షణ కోసం మాజీ ఎంపీ తలారి రంగయ్య చేస్తున్న పాదయాత్రకు పలువురు మద్దతు తెలుపుతున్నారు. సంస్థను కాపాడుకోవడానికి ప్రజలు తరలిరావాలని పలువురు కోరుతున్నారు.

# రైతులను నట్టేట ముంచేందుకే హంద్రీనీవా లైనింగ్ పనులు

◆ ఈ ప్రాంత రైతుల పేరుతో దోపిడీ చేయడం వారికి అలవాటు ◆ భూగర్భ జలాలు అడుగింటూ తాయని చెప్పిన ప్రభుత్వం పట్టించుకోలేదు ◆ రైతుల శవాలమీద చిల్లర వేరు కోవాలని చూస్తున్నారు



**అనంత పురం జూన్ 02 నవ భూమి బ్యూరో :**అనంతపూర్ జిల్లాలో హంద్రీనీవా రెండవ దశ లైనింగ్ పనులు కూటమి ప్రభుత్వం చేస్తున్నందువల్ల అనంతపురం ఉమ్మడి జిల్లా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితి ఉందని కూటమి ప్రభుత్వానికి కాంక్రీట్ లైనింగ్ పనులు చేయకూడదని పలుమార్లు చెప్పిన చెవికి ఎక్కడం లేదని, శవాల మీద చిల్లర వేరుకునే విధంగా కూటమి ప్రభుత్వ పెద్దలు తయారయ్యారని రైతుల ద్రోహి చంద్రబాబు నాయుడు అని వైసిపి నేత మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విమర్శించారు. అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం పంపనూరు వద్ద హంద్రీనీవా కాంక్రిట్ పనుల సోమవారం రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హంద్రీనీవా కాలువలో కాంక్రీట్ బెడ్డింగ్ వేయడం వల్ల భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోతాయని మొత్తుకొని చెబుతున్నా పట్టించుకోవడం లేదు. 6 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలనే ఉద్దేశంతో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హంద్రీనీవా ప్రాజెక్టును తీసుకొచ్చారు. 2015లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా ఈ 6 లక్షల ఎకరాల ఆయకట్టును రద్దు చేస్తూ జీఓ తెచ్చి నిర్వీర్యం చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన ఆరోజుల్లోనూ హంద్రీనీవా అనేది కాంట్రాక్టర్లు భారీ స్థాయిలో కమిషన్లు దండుకున్నారు. మిగులు పనులను 10, 12 రెట్లు అంచనాలు పెంచుకుని దోపిడీ చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రతిసారి కరువును వరంగా భావిస్తారు. ఈ ప్రాంత రైతుల పేరుతో దోపిడీ చేయడం వారికి అలవాటు. ఇప్పుడు చూస్తే శాశ్వతంగా రైతుల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారు. పిల్లకాలువల ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలనే లక్ష్యాన్ని నీరుగార్చి చెరువులకు మాత్రమే నీళ్లిచ్చారు. వైఎస్ జగనన్న వచ్చిన తర్వాత 63 టిఎంసిల కాలువగా మార్చారు. ఈ క్రమంలో మాల్యాల నుంచి వెడల్పు చేసేలా చర్యలు తీసుకున్నారు..గాజులదిన్నె ప్రాజెక్ట్‌కు 3 టిఎంసిలు ఇచ్చి కర్నూలు దాహార్తిని తీర్చాలి, డోన్ ప్రాంతంలో 63 చెరువులకు రెండు టిఎంసిలను లిఫ్ట్ఇరిగేషన్ ద్వారా కేటాయించారు. శింగనమల చెరువుతో పాటు ఆ ప్రాంతంలోని చెరువులకు 2.3 టిఎంసిల నీటిని కేటాయిస్తూ జీవోలు ఇచ్చారు. జీడిపల్లి నుంచి 3.7 టిఎంసిలు బైరవానితిప్ప ప్రాజెక్ట్‌కు, కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలోని 114 చెరువులకు నీళ్లివ్వాలి. ఆ పనులు మొదలు పెట్టారు. అలాగే జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు డ్యాంకు నీళ్లు ఇస్తూ సోమరవాండ్లపల్లి, పుట్టకనుమ, తోపుదుర్తి, ముట్టాల చెరువులకు నీళ్లివాలి. ఇందుకోసం 4.9 టిఎంసిలు అవసరం. అలాగే పుట్టపర్తి నియోజకవర్గంలోని 133 చెరువులకు నీళ్లివ్వాలి. కియా ఫ్యాక్టరీకి, ఓర్వకల్లు ఇండస్ట్రీస్‌కు నీళ్లువివ్వాలి. ఈ విధంగా 23 టీఎంసీలు అదనంగాఅవసరమయ్యాయి. 20 టిఎంసిలు చెరువులకు, 40 టిఎంసిలు 6 లక్షల ఆయకట్టుకు, మరో మూడు టిఎంసిలు ఈ కొత్త స్కీమ్‌ల కోసం అవసరం. వీటి దృష్ట్యా జగన్‌మోహన్‌రెడ్డి 63 టిఎంసిలకు పెంచుతూ చివరి ఆయకట్టు అయిన కడప, చిత్తూరు జిల్లాలకు నేరుగా గండికోట నుంచి గాలేరు%–%నగరి ద్వారా లిఫ్ట్‌కాలువను ఏర్పాటు చేస్తూ 20 టిఎంసిలు తీసుకెళ్లేందుకు అవకాశం కల్పిస్తూ దాదాపు 2 వేల కోట్లు ఖర్చు చేశారు. అవసరాల దృష్ట్యా జగనన్న 40 టిఎంసీల హంద్రీనీవాను 83 టిఎంసిలుగా మార్చారు..చంద్రబాబుకు నిధులు మా రితే చాలు నీళ్లు అవసరం లేదు. ఆయన లక్ష్యం ఈ ఐదేళ్లలో 2 లక్షల కోట్లు అమరావతి ప్రాంతంలో పెట్టుబడులు పెట్టాలి. ఆయన రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ కాలువ భవిష్యత్తులో వెడల్పు కాకూడదని




కాంక్రీట్ లైనింగ్ వేస్తున్నారు..అనేక దఫాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం. హెచ్చరించాం అయినా పట్టించుకోలేదు. ఈ కాలువలో నీళ్లు పారుతుంటూ దిగువన 10 కిలోమీటర్ల మేరకు భూగర్భ జలాలు పెరిగి రైతులు పంటలు పెట్టుకునే అవకాశం ఉండేది. పాత బోర్లన్నీ రీచార్జ్ అయ్యేవి. రాజశేఖర్‌రెడ్డి పుణ్యాన హార్టికల్చర్ హబ్‌గా మారింది. అయితే ఈరోజు కాంక్రీట్ లైనింగ్ వేస్తుండడం వల్ల భూగర్భ జలాలు పూర్తిగా ఎండిపోనున్నాయి. రైతుల చేతుల్లో చిప్పలు పెట్టేలా వ్యవహరిస్తున్నారు. మీవల్ల మా జిల్లాలో మళ్లీ కరువుచాయలు అలుముకుంటున్నాయి.. రాయలసీమ ప్రాంత రైతులను చంద్రబాబు అంటరానివారిగచూస్తున్నారు. కాలువలో కాంక్రిట్ లైనింగ్ పనులను అడ్డుకునేందుకు ధర్నాలు చేయాలని చూసినా, గ్రామాల్లో రచ్చబండలు పెట్టేప్రయత్నం చేసినా పోలీసులు అడ్డుకున్నారు. పాదయాత్రలు చేస్తామన్నా పోలీసులు అనుమతించలేదు. ఎక్కడికక్కడే నిర్బంధిస్తున్నారు. మమ్మల్ని నక్షలైట్లుగా భావిస్తున్నారేమో. రైతులంటే నక్షలైట్లు అనుకుంటున్నారా?. హంద్రీనీవా రెండో ప్యాకేజీ పనుల్లో మిగులుగా ఉన్న 9 కోట్ల పనులకు అప్పట్లో సిఎం రమేష్, అమిలినేని సురేంద్ర బాబు కంపెనీలు 90 కోట్లు బిల్లులు చేసుకున్నాయి. ప్యాకేజీ%–%3లో 45 కోట్ల పనులను 105 కోట్లు బిల్లులు చేసుకున్నారు. రైతుల శవాలమీద చిల్లర వేరుకోవాలని చూస్తున్నారు. 9న నిరాహార దీక్షకు కూర్చుంటాం. తోపుదుర్తి గ్రామంలో వేలాదిమంది రైతులతో దీక్షకు కూర్చుంటున్నాం అని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హెచ్చరించారు.

# పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ధర్నా

**కోసిగి. జూన్2 (నవభూమి)**అర్హులైన పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కోసిగి మండల సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ కమిటీ పిలుపు మేరకు సోమవారం తాహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యస్ వీరేష్ అధ్యక్షతన వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ మండల కార్యదర్శి ఎం గోపాల్ డిహెచ్పిఎస్ మండల నాయకులు ఓంకార్ స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి అధికారం లేకున్నా సమయంలో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ మేము అధికారంలోకి వస్తే ఇల్లు లేని వారికి గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ,స్థలం , పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు స్థలం ,ఇచ్చి ఇల్లు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం కావస్తున్న ఇప్పటివరకు పేదవాళ్లు కు స్థలం ఇవ్వ లేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఐదు లక్ష రూపాయల మంజూరు చేస్తారని పేదవాళు ఎదురు చూడడం జరిగిందని ఎందుకు అంటే గత ప్రభుత్వము ఒక సెంటున్నరకి స్థలం,ఇంటికి 1,లక్ష 80,వేలు ఇవ్వడం సరిపోలేదని అందుకే చాలా మంది ఇల్లు కట్టుకోలేదసన్నారు.గత ప్రభుత్వం లో ఇల్లు




కట్టుకోలేక పోయిన కానీ ప్రభుత్వ అధికారులు మాత్రం రికార్డులో ఇల్లు కట్టుకున్నట్లు చూపించారని వారు ఆరోపించారు. ఇలాంటి వాళ్ళకి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇల్లు లేని వాళ్ళకి గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు స్థలము పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని మరియు పైన ఉన్న సమస్యలపై పరిష్కరించాలని లేనియెడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలను ఇల్లు లేని వాళ్ళు అందర్నీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బి పరిశ్రమలు ఎం రఘు రైతు సంఘం నాయకులు తాయన్న ఈరన్న శ్రీనివాసులు వివిధ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# బదిలీలలో బెంచ్‌మార్క్ వైకల్యాలున్న ఉద్యోగులకు ప్రాధాన్యత కల్పించాలి

### ఏపీహెచ్ హెచ్ ఈఏ,డిబి నెల్లూరు జనరల్ సెక్రెటరీ టి గంగాధర్

**నెల్లూరు,జూన్ 2,(నవభూమి):**2025వ సంవత్సరం జనరల్ బదిలీలలో బెంచ్‌మార్క్ వైకల్యాలున్న ఉద్యోగులకు ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ ప్రజాసమస్య పరిష్కారాల వేదికలో నెల్లూరు డిఆర్ఓ విజయభాస్కర్ కు ఆంధ్రప్రదేశ్ ఆర్థోపెడికల్లీ హ్యాండిక్యాప్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా జనరల్ సెక్రెటరీ టి గంగాధర్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టి గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 23 ప్రకారం నెల్లూరు జిల్లాలో విభిన్న సామర్థ్యం ఉన్న ఉద్యోగుల ఓహెచ్,హెచ్ హెచ్,విహెచ్,ఎంఆర్ బదిలీలలో జిల్లాలోని విభిన్న సామర్థ్యం ఉన్న ఉద్యోగుల బెంచ్‌మార్క్ వైకల్యానికి బదిలీలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్ని శాఖల అధికారులకు కోరారు. అదే విధంగా వికలాంగులైన ఉద్యోగులకు వారు కోరుకుంటేనే బదిలీ కల్పించే అవకాశం ఇవ్వాలన్నారు.లేకుంటే వారిని ప్రస్తుత విధులు నిర్వహిస్తున్న ప్రదేశంలోనే ఉంచాలని,రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 23 అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. 2016 వికలాంగుల చట్టం,2016ను కఠినంగా అమలు చేయాలన్నారు.

# ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ

**ఒంగోలు–నవభూమి :** జిల్లావ్యాప్తంగా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ శనివారం పండుగ వాతావరణంలో సాగింది. 'పేదల సేవలో ప్రభుత్వం' పేరుతో ముఖ్యమైన ప్రజాప్రతినిధులు, అధికారులు కార్యక్రమంలో పాల్గొనాలన్న ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధులు వాటిని పంపిణీ చేశారు. ఉదయం ఏడు గంటల నుంచి ప్రక్రియ ప్రారంభం కాగా మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి తన సొంత నియో జకవర్గంలోని మర్రిపూడి మండలం చిలం కూరులో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ సొమ్మును అందజేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు నగదు అంద జేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుక న్నారు. పేదలకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.పది గంటలకే 75శాతం పూర్తిజిల్లాలో మొత్తం 2,81,384 మంది పింఛన్ లబ్ధిదారులకు జూన్ నెలకు రూ.123.36 కోట్లు మంజూరయ్యాయి. ప్రతినెలా 1వతేదీన పంపిణీ చేస్తుండగా ఈసారి 1వతేదీ ఆదివారం వచ్చింది. దీంతో ఒకరోజు ముందుగానే శనివారం పంపిణీ చేశారు. అత్యధిక ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుంచి ఫించన్ల పంపిణీ చేపట్టగా 10 గంటలకే దాదాపు 75శాతం మందికి అందజేశారు. అలా సాయంత్రం నాలుగు గంటల సమయానికి 88.50శాతం మంది లబ్ధిదారులకు సొమ్ములు అందాయి. రాత్రి వరకు కూడా అందుబాటులో ఉన్న వారికి పింఛన్లను అందజేశారు.ఉత్సాహంగా పాల్గొన్న నేతలుజిల్లాలోని వివిధ ప్రాంతాల్లో కీలక ప్రజాప్రతినిధులు, అధికారులతోపాటు గ్రామ, పట్టణ స్థాయి టీడీపీ నేతలు పింఛన్‌ల పంపిణీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.



# రేపు వెన్నుపోటు దినోత్సవానికి తరలి రావాలి



◆మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి

**బాపట్ల – నవభూమి :** కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో ప్రజలను చేసిన మోసాలపై ప్రశ్నించడానికి జూన్ 4వ తేదీ జరిగే వెన్నుపోటు దినోత్సవం కార్యక్రమానికి తరలి రావాలని రాష్ట్ర మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అన్నారు.పట్టణంలోని ఆయన గృహంలో విలేకరుల సమావేశాని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 4వ తేదీ 9 గంటలకి పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం వద్ద నుంచి ర్యాలీగా తాసిల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి తాసిల్దార్‌కి మెమోరాండం అందిస్తామన్నారు.ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి సంవత్సరం పూర్తయినా కూడా నేటికీ సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేదన్నారు.ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం నేరవేర్చ లేదని బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇంకా అమలు చేయలేదన్నారు.ఆర్.బి.కే వ్యవస్థను పూర్తిగా నాశనం చేసి మధ్య వర్తి విధానం తీసుకువచ్చి రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు.ఇంటి వద్దకే రేషన్ పంపిణీ అని నూతన విధానం ప్రవేశపెట్టింది మేము,మీరు రేషన్ దుకాణాల పాత విధానాన్నే మళ్ళీ ప్రవేశపెట్టి ఏదో సాధించినట్టు సంబరాలు చేస్తున్నారన్నారు.ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు జూన్ 4వ తారీఖున వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు జోగి రాజా,చేజర్ల నారాయణరెడ్డి,మరుప్రోలు ఏడుకొండలు రెడ్డి,అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి








**బాపట్ల – నవభూమి :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను చట్టపరిధిలో విచారించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారులు వినతులను జిల్లా ఎస్పీ స్వీకరించి వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని చట్టపరిధిలో విచారించి పరిష్కరిస్తామని అర్జీదారులకు భరోసా కల్పించారు. భూవివాదాలు, కుటుంబ కలహాలు, ఆస్థి తగాదాలు, ఆర్థిక లావాదేవీలకు సంబందించిన మోసాలు ఇతర పలు సమస్యల పై వచ్చిన 44 అర్జీల పై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడారు. ఫిర్యాది దారులు ఇచ్చిన అర్జీల పై తక్షణమే విచారణ చేపట్టాలని ఆదేశించారు. వాటి పూర్వాపరాలను క్షుణ్ణంగా తెలుసుకొని చట్టపరిధిలో పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీల పరిష్కరానికి తీసుకున్న చర్యలకు సంబందించిన నివేదికను జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ యు.శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపిపి నిధులతో తాగునీటి బోరు



**కోసిగి.జూన్2 (నవభూమి):** మండలం కేంద్రమైన కోసిగి లోని కడే పాళ్యం కంద నాతి మారెమ్మ గుడి దగ్గర మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో ఎంపీపీ నిధులు 1లక్ష .50వేల రూపాయలతో తాగునీటి బోరు వేయించడం జరిగింది. వేసిన నూతనతాగునీటి బోరును జిల్లా కార్యదర్శి మురళి మోహన్ రెడ్డి ఎంపీపీ ఈరన్న. చేతులు మీదగా ప్రారంభించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపిడిఓ వెంకటేశ్వర్లు. ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ తిమ్మరాజు. మండల నాయకులు బీసీ విభాగం నాగరాజు వాలంటర్ విభాగం వెంకటేష్, నిమ్మయ, లోకరెడ్డి, నాగిరెడ్డి, నాగేంద్ర ,రమేష్, నేల కోసిగి లక్ష్మన్న.. కార్యకర్తలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తిక్కరెడ్డి జన్మదినం సందర్భంగా కోసిగయ్య గుడిలో ప్రత్యేక పూజలు



**కోసిగి.జూన్ (నవభూమి):** జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిక్కరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కోసిగిలోని. టీడీపీ కార్యకర్తలు సోమవారం నాడు కోసిగిలోని శ్రీ కోసిగయ్య దేవాలయం లో ప్రత్యేక పూజలు చేసి అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే పాలకుర్తి తిక్క రెడ్డికి జన్మ దిన శుభాకాంక్షలు తెలుపుతూ వారు ఎన్నో పుట్టినరోజులు చేసుకోవాలని పాలకుర్తి తిక్క రెడ్డి కుటుంబం ఎల్లకాలం పచ్చగా ఉండాలని ఆరోగ్యంతో ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు.అనంతరం కర్నూలు కు వెళ్లి తిక్కరెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వీరారెడ్డి మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉమార్ తిప్పల దొడ్డినారాయణ, గుర్రాల భూపాల్ రెడ్డి, గుర్రాల ఆలయ సిద్దు, ఆచారి, బురుగుల దుర్గయ్య, కింది గెరి ఆంజనేయ్య కొండగేని నాగరాజు పాలకుర్తి తిక్క రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.

## 13వ డివిజన్‌లో శరవేగంగా అభివృద్ధి పనులు

### పనులను పరిశీలించిన డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య



**అనంతపురం జూన్02 నవభూమి** :దీర్ఘకాలిక సమస్యల కు శాశ్వత పరిష్కారం దిశగా డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య అడుగులు వేస్తోంది.చిన్న వర్షానికి నీట మునిగే ఇళ్లకు శాశ్వత పరిష్కారం చూపుతున్నారు.పరిస్థితి పూర్తిగా మార్చారు– 4.5 కోట్లతో గత 4 సంవత్సరాలుగా అభివృద్ధి పనులు చేపడుతున్నారు– 13వ డివిజన్ పై డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు– ప్రస్తుతం జరుగుతున్న డ్రైనేజీ పనులను డిప్యూటీ మేయర్ దాసరి వాసంతి సాహిత్య , డివిజన్ ఇంచార్జి వైస్సార్సీపీ నాయకులు బండి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో అమ్మినిటీ కళ్యాణ్, వర్కింగ్ ఇన్స్పెక్టర్లు శీనా, నరసింహులు, కాంట్రాక్టర్ తదితర ఏ ఎం సీ సిబ్బంది పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో

# ఓటు వేసిన ప్రజలకు వెన్నుపోటు

◆ మాజీ మంత్రి కొడాలి నాని నాయకత్వంలో నాలుగో తేదీన గుడివాడలో 'వెన్నుపోటు దినం' నిరసనలు


**గుడివాడ–నవభూమి:**:రాష్ట్ర ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, ఏడాది కాలంగా ఒక్క హామీనీ పూర్తిగా అమలు చేయలేదనీ, కూటమి ప్రభుత్వం చేసిన మోసాన్ని ఖండిస్తూ 'వెన్నుపోటు' దినం నిరసన కార్యక్రమం తలపెట్టామని గుడివాడ వైఎస్ఆర్సిపి నాయకులు తెలిపారు.వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ఈ నెల నాలుగో తేదీన నిర్వహించనున్న 'వెన్నుపోటు దినం ' నిరసన కార్యక్రమాల ప్రచార గోడపత్రికలను గుడివాడ రాజేంద్రనగర్ లోని మాజీ మంత్రి కొడాలి నాని స్వగృహంలో గుడివాడ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, నందివాడ ఎంపీపీ పేయ్యల ఆదాం, సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పాలేటి చంటి, ఎంవి నారాయణరెడ్డి, తదితర నాయకులు సోమవారం ఉదయం ఆవిష్కరించారు.అనంతరం నాయకులు మీడియాతో మాట్లాడారు, కూటమి ప్రభుత్వ ప్రజలకు చేసిన మోసాన్ని ఎండగడుతూ ఈ నెల నాలుగో తేదీన రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి పార్టీ అధినాయకత్వం పిలుపునిచ్చిందన్నారు. పార్టీ ఆదేశాల మేరకు గుడివాడలో మాజీమంత్రి గుడివాడ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ కొడాలి నాని ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వ మోసాన్ని ఖండిస్తూ పట్టణ వ్యాప్తంగా బైక్ ర్యాలీ నిర్వహించాలని తలపించామని, అదేరోజు పట్టణంలో జరుగుతున్న ఇతర కార్యక్రమాలు దృష్ట్యా పోలీసుల అనుమతులు ఇవ్వకపోవడంతో ర్యాలీను విరమించుకున్నామన్నారు.నాలుగో తేదీ ఉదయం 10 గంటలకల్లా పార్టీ శ్రేణులు అందరూ ప్రభుత్వ హాస్పటల్ రోడ్డులో గల ఎన్జీవో హెూం వద్దకు రావాలని నాయకులు పిలుపునిచ్చారు. అక్కడ సమావేశమైన అనంతరం సమీపంలోని ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి ఆర్డీవోకు వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని నాయకులు తెలిపారు. అనారోగ్య కారణాలతో కొడాలి



నాని అందుబాటులో లేకపోయినా ఆయన ఆదేశాల మేరకు గుడివాడలో పార్టీ కార్యక్రమాలను యధావిధిగా జరుగుతాయని నాయకులు తెలిపారు.చంద్రబాబు మోసాలను ఎండగడుతూ జూన్ 4న నిర్వహించే వెన్నుపోటు దినం నిరసనలో గుడివాడ నియోజకవర్గ పరిధిలోని వైఎస్ఆర్సిపి నాయకులు, కొడాలి నాని అభిమానులు, వైసీపీ శ్రేణులు అందరూ పాల్గొనాలని పార్టీ నేతలు పిలుపునిచ్చారు. మోసపూరిత వాగ్ధానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏ ఒక్కరోజు కూడా ప్రజల గురించి ఆలోచన చేయని ఒక దుర్మార్గమైన పాలనను దేశంలోనే మొదటిసారిగా చూస్తున్నామని నాయకులు అన్నారు. ఈ వంచనను ప్రశ్నిస్తూ వైఎస్సార్సీపీ తలపెట్టిన వెన్నుపోటు దినం నిరసనలతో ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్లు తెరిపిస్తామన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే.. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి తులిమిల్లి యాషయ్య, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఖాసిం అబూ, రాష్ట్ర కార్యదర్శి షేక్ బాజీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, యూత్ సెల్ రాష్ట్ర కార్యదర్శి అద్దేపల్లి పురుషోత్తం, పార్టీ నాయకులు మామిల్ల ఎలీషా, గంటా సురేష్ ,గుదే రవి ,షమ్మూ ,పుల్లేటికుర్తి కృష్ణ ,కరీముల్లా చుండూరు శేఖర్, రమణ కుమార్, అగస్త్యరాజు కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మురుగు సమస్య కావడంతో కార్పొరేషన్‌కు తప్పని తిప్పలు

**ఒంగోలు –నవభూమి** :2010 మే 19వ తేదీ గుర్తుకు వస్తేనే శివారుకాలనీ ప్రజలు ఉలిక్కిపడతారు. ఆ రోజు అర్ధరాత్రి అకస్మాత్తుగా వచ్చిన లైలా తుఫాన్ నగరాన్ని అతలాకుతలం చేసింది. ఉప్పెనలా విరుచుకుపడిన తుఫాన్ బీభత్సానికి నగరం నీట మునిగిపోవడమే కాకుండా వందలాది కుటుంబాలు కట్టుబట్టలతో బతుకుజీవుడా అంటూ పరుగులు పెట్టిన భయంకరమైన దుస్థితి. ఇళ్లలోకి చేరిన నీటి ప్రవాహంలో, పురుగులు, పాముల మధ్య గడిపిన దయనీయమైన ఘటనకు పదిహేనేళ్లు నిండాయి. అయినా పోతురాజు కాలువ పూడికతీత పనులు పూర్తికాలేదు. గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోగా, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తిరిగి పనులు ప్రారంభించే దిశగా దృష్టి సారించింది. అందులో భాగంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడంతోపాటు, గత అసెంబ్లీ సమావేశంలోనూ ఈ అంశాన్ని ప్రస్తావించారు. పోతురాజు కాలువ పనుల్లో గత వైసీపీ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తూనే జరిగిన అవినీతి, పనుల రద్దు గురించి మాట్లాడారు. అందులో భాగంగా కొత్త డీపీఆర్ తయారు చేసి కాలువ ఆధునికీకరణను పునఃప్రారంభించాలని చూస్తున్నారు. కాలువ పనులపై కార్పొరేషన్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం లోపించడంతో సమస్యకు పరిష్కారం ఎలా ? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.మొదట రూ.12.5కోట్లు.. ఆ తర్వాత రూ. 80 కోట్లు మొదట్లో పోతురాజు కాలువ ఆధునీకీకరణ చేపట్టేందుకు రూ.12.50 కోట్లు కేటాయించారు. పేర్నమిట్ట సమీపంలో ఆరంభమై, క్విస్ పబ్లిక్ స్కూలు సమీపం గుండా గణేష్ నగర్, జయప్రకాష్ కాలనీ, నెహ్రూనగర్, పాపా కాలనీ, భగత్ సింగ్ కాలనీతోపాటు మొత్తం 14 కాలనీల మీదుగా దాదాపు 6 కిలోమీటర్లవరకు విస్తరించింది. ఈ కాలువ పనులను ప్రారంభించేందుకు రూ.11.78 కోట్లను అప్పటి సీఎం రాజశేఖరెడ్డికేటాయించారు. ఆ తర్వాత టీడీపీ అధికారంలోకి రాగా, పూర్తి స్థాయిలో పనులు చేపట్టడానికి సుమారు రూ.40 కోట్లు అవసరం అని అధికారులు లెక్కలు కట్టారు. అప్పటి ఎమ్మెల్యే దామచర్ల హయాంలో గుంటూరు రోడ్‌లోని పోతురాజు కాలువ ఆధునికీకరణ పనులు చేపట్టడంతోపాటు బ్రిడ్జినీ కూడా నిర్మించారు. కాలువ కరకట్టపై కొన్నినివాస గృహాలు ఉండటంతో మిగిలిన పనులకు అడ్డంకులు ఏర్పడ్డాయి. ఆ తర్వాత అధికారులు వాటిని తొలగించేందుకు ముందడుగు



వేకపోవడం, తదనంతరం ఎన్నికల కోడ్ రావడంతో పనులు ఆగిపోయాయి.టన్నుల కొద్ది మురుగు.. తీసేందుకు అడ్డంకులుప్రస్తుతం పోతురాజు కాలువలో టన్నుల కొద్ది పూడిక పేరుకుపోయింది. కాలువ నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన ఇరిగేషన్ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుండడంతో కార్పొరేషన్ అధికారులు 20 రోజుల నుంచి పూడికతీత ప్రారంభించారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తన హయాంలోనే పనులు పూర్తి చేయాలని గట్టిగా భావిస్తుండగా, మూడు శాఖల మధ్య సమన్వయ లోపం వలన జాప్యం చోటుచేసుకుంటోంది. కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలు, డెక్క, డిషిల్ట్, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు పెద్ద సమస్యగా మారింది. దీంతో కావలి నుంచి ప్రత్యేకంగా తెప్పించిన భారీ ఎక్స్‌వేటర్‌తో పనులు జరుగుతున్నాయి.ప్రజలకు ఇబ్బంది రాకుండా పనులుకే వెంకటేశ్వరరావు, నగర కమిషనర్ రానున్న వర్షా కాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కార్పొరేషన్ నిధులు రూ.1.6 కోట్లతో పోతురాజు కాలువ, నల్లకాలువల్లో పూడికతీత పనులు చేపట్టాం. కాలువ నిర్వహణ బాధ్యతలు ఇరిగేషన్ వారే చూసుకోవాల్సి ఉండగా, వారు పెద్దగా జోక్యం చేసుకోవడం లేదు.ప్రస్తుతం మాకు సంబంధం లేదురవికుమార్, ఇరిగేషన్ ఈఈ పోతురాజు కాలువ పనులు 2024లో రద్దు కావడంతో ప్రస్తుతం మాకు ఎలాంటి సంబంధం లేదు. ఆ పనుల బాధ్యత కార్పొరేషన్ వారిదే. పోతురాజు కాలువ, నల్లకాలువ ఇరిగేషకు సంబంధించినప్పటికీ కార్పొరేషన్ పరిధిలో ఉండటంతో వాటి నిర్వహణ బాధ్యతలు కార్పొరేషన్ వారే చూసుకోవాలి. మంచినీటి కాలువలను మాత్రమే తాము పర్యవేక్షించాల్సి ఉంది. ఇదే విషయాన్ని ప్రభుత్వానికి కూడా లేఖ రాశాం.

## తాగునీటి ఎద్దడిపైనే కొంతమేర ప్రస్తావన

**ఒంగోలు –నవభూమి** :ఎంతో కీలకమైన జిల్లా పరిషత్ సమావేశం మొక్కుబడిగా సాగింది. స్థానిక పాత జడ్పీ సమావేశపు హాలులో శనివారం చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన ఇది జరిగింది. ఉదయం 11.15 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1.45 గంటలకు ముగిసింది. సుమారు రెండున్నర గంటలపాటు జరిగినా అందులో 45 నిమిషాలు తాగునీటి సమస్యపై చర్చ నడిచింది. మిగిలిన అంశాలపై ఆయా శాఖల అధికారులు తాము చేస్తున్న కార్యక్రమాలను వివరిం చారు. అడపాదడపా శాసనసభ్యులు ఆయా అంశాలపై ప్రశ్నించడం మినహా మిగిలిన సభ్యులు తమ ప్రాంత సమస్యలపై గొంతెత్తిన పరిస్థితి లేకుండాపోయింది. మరో వైపు ఆయా సమస్యల పరిష్కారానికి వేదికైన జడ్పీ సమావేశానికి ప్రజాప్రతినిధుల హాజరు పలుచగానే ఉంది. కలెక్టర్ అన్సారియా సెలవులో ఉండటంతో జేసీ గోపాలకృష్ణ హాజరయ్యారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, కనిగిరి, సంతనూతలపాడు, దర్శి ఎమ్మె ల్యేలు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, బీఎన్.విజయ కుమార్, డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పాల్గొనగా సమావేశం చివర్లో వైపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ వచ్చారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులతోపాటు మిగిలిన శాసనసభ్యులు హాజరుకాలేదు.రామతీర్థం పైపులైన్ దెబ్బతిందికనిగిరి ప్రాంతంలో ప్రస్తుతం నెలకొన్న నీటి సమస్యను అక్కడి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమావేశంలో ప్రస్తావించారు. రామతీర్థం జలాశయం నుంచి కనిగిరి ప్రాంతానికి ఏర్పాటుచేసిన పైపులైను దెబ్బతినడంతో నీరు రావడం లేదన్నారు. పైపులైనుకు మరమ్మతులు చేసినా ఇంకోచోట దెబ్బతింటుందన్నారు. ఆ పైపులైను నిర్మాణానికి రూ.3కోట్లు అవసరమని, ఇప్పటికే ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లానని చెప్పారు. జిల్లా పరిషత్ నుంచి కొంతచ ఎంపీ ల్యాడ్స్ నుంచి కొందరు నిధులు కేటాయించాలని కోరారు.ఎంపీ ల్యాడ్స్ నుంచి మంజూరుఎంపీ మాగుంట మాట్లాడుతూ ఆ పైపులైన్ నిర్మాణానికి ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.కోటి కేటాయించనున్నట్లు తెలిపారు. మిగిలిన నిధులను పంచాయతీరాజ్‌శాఖ మంత్రితోపాటు జిల్లా పరిషత్ నుంచి సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా అన్ని గ్రామాలకు తాగునీటిని అందించేందుకు అవకాశం లభించిందన్నారు. గత ప్రభుత్వంలో ఆ పనుల నిర్వహణలో తీవ్రజాప్యం జరగడంతో ప్రస్తుతం నీటి సమస్య ఏర్పడిందన్నారు. జలజీవన్ మిషన్ పథకంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేకశ్రద్ధ తీసుకొని గడువును పెంచే విధంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. జిల్లాలోని ఆర్వో ప్లాంట్ల నిర్వహణతోపాటు కొత్తగా మంజూరైన ప్లాంట్లను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.రామతీర్థంకు నిధులు ఇవ్వాలి సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్.విజయకుమార్ మాట్లాడుతూ రామతీర్థం జలాశయానికి రూ.20కోట్ల నుంచి రూ.30కోట్లు వ్యయం చేస్తే మరో 1.5 టీఎంసీల నీటిని నిల్వ చేసుకొనేందుకు అవకాశం ఉంటుందన్నారు. అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. చీమకుర్తి జడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు మాట్లాడుతూ రామతీర్థం జలాశయానికి వెళ్లే రోడ్లకు మరమ్మతులతోపాటు, జంగిల్ క్లియరెన్స్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశంపై దర్శి ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ చీమకుర్తి మండల పరిషత్ నుంచి ఆ పనులను చేసేందుకు ఎమ్మెల్యే విజయకుమార్‌తో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కనిగిరి, హనుమంతునిపాడు, బేస్తవారపేట, త్రిపురాంతకం, వైపాలెం జడ్పీటీసీ సభ్యులు ఆయా ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను ఏకరువు పెట్టారు. ఆర్వో ప్లాంట నిర్వహణ సరిగా లేని కారణంగా పనిచేయడం లేదన్నారు. వాటిని సర్పంచ్‌లకు అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా)పై జరిగిన చర్చలో దర్శి ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వివక్ష లేకుండా అందరికీ ఉపాధి పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యమైన అధికారులు లేకపోతే ఎలా? త్రిపురాంతకం జడ్పీటీసీ సభ్యుడు జాన్‌పాల్ మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులతో శ్మశానాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమైన ప్రజాప్రతినిధులు, కలెక్టర్ వంటి అధికారులు లేకుండా సమావేశం నిర్వహించడం వలన ఏమి ప్రయోజనం అని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు, కలెక్టర్ ఉన్నప్పుడే సమావేశం నిర్వహిస్తే తమ సమస్యలు చెప్పుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మరోసారి ఇలాంటి తప్పిదాలు లేకుండా ముందుగానే అనుమతి తీసుకుని సమావేశం ఏర్పాటు చేయాలని సీఈవోను కోరారు. ఇలా ఆయా అంశాలపై అరకొరగానే సభ్యులు మాట్లాడారే తప్ప పూర్తిస్థాయిలో చర్చించిన పరిస్థితి లేకుండాపోయింది.

## అర్హులైన పేదలందరికీ ఇళ్ళ స్థలాలు కేటాయించాలి






**బాపట్ల–నవభూమి:**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయు ఆధ్వర్యంలో అర్హులైన పేదలందరికీ రెండు సెంట్లు ఇళ్ల స్థలం, ఇల్లు నిర్మించుకునే వారికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చి పేద ప్రజలను ఆదుకోవాలని బాపట్ల తాహసిల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ ధర్నా నిర్వహించారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని ధర్నా చేసి అనంతరం మండల అధికారులకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ ఇళ్లస్థలాల అర్జీదారులు సీపీఐ పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీని మరిచారన్నారు. యువతకు ఉద్యోగ కల్పనలో కూటమి ప్రభుత్వం పూర్తి గా విఫలం అయిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు పేరుతొ ప్రజలను మోసం చేశారని ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన వరి, పొగాకు, మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించకుండా కూటమి ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు.ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ముత్తిరెడ్డి శ్రీనివాసరావు, సిపిఐ బాపట్ల పట్టణ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా కన్వీనర్ జెల్ది రత్నకుమారి, సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, లబ్ధిదారులు మామిడి బత్తుల కనకదుర్గ,సునీత, మామిడి బత్తుల ప్రసన్న, యక్కటి కృష్ణవేణి, నర్మద, పార్వతీ, ఎల్లమ్మ, అన్నపూర్ణ, తిరుమల అలివేలు, పెదగంటి చిన్న అలివేలు, సతీష్, యేసురత్నం, ఫణి,అంజి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## 4న వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో చంద్రబాబు సర్కార్‌పై నిరసన గళం...

### వెన్నుపోటు దినం పోస్టర్లను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యేలు ఉషా శ్రీ చరణ్, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి





**అనంతపురం జూన్ 02 నవభూమి** :రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కార్యాలయంలో సోమవారం హిందూపూర్ పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి ,శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఉషశ్రీ చరణ్, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి "వెన్నుపోటు దినం" పోస్టర్ లను ఆవిష్కరించారు .ఈ "వెన్నుపోటు దినం" కార్యక్రమానికి రాప్తాడు నియోజకవర్గం వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కూటమి ప్రభుత్వం ఇచ్చిన మోసపూరితమైన హామీలను ప్రజలకు తెలియజేసేలా భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ ఇంచార్జ్ రమేష్ రెడ్డి ,శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఉషశ్రీ చరణ్ రాప్తాడు నియోజకవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కంప సముద్రంలో గ్రామంలో వికసిత కృషి సంకల్ప అభియాన్



**మర్రిపాడు (నవభూమి):** మండ లంలోని కంపసముద్రం గ్రామంలో వ్యవసాయ అధికారి రామ్మోహన్ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రము మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో ప్రస్తుత ఖరీఫ్ పంట కాలములో రైతులు పాటించాల్సిన పలు ముఖ్య అంశాలపై అవగాహన కల్పించారు ముఖ్యంగా సజ్జ పంటలో విత్తన రకాలు అధిక దిగుబడి సాధించడానికి చేపట్టవలసిన చర్యలు పందులు కోతులు రాకుండా వేసిన పంటను నష్టపరచకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు జొన్న రాగులు పంటలపై మేలైన రకాలు విత్తనలభ్యతను గురించి వివరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా శాస్త్రవేత్త యు వినీత నేలపై యాజమాన్యం నీటి యాజమాన్యం పై పూర్తిగా అవగాహన కల్పించారు జిల్లా వనరుల కేంద్రం డిఆర్సి మారుతీదేవి ఏడిఏ పడిన వర్షపు నీటిని నిలువ చేసే కొన్ని విధానాలు నీటి కుంటలు కాంటూర గట్లు మరియు భూమిలో సేంద్రీయ కర్బనమ పెంచుకునే విధానాలు మట్టి పరీక్ష ఫలితాలను సరళంగా తెలియజేశారు శాస్త్రవేత్త శ్రీ హరినాథ్ మి దగ్గర బావిలో చేపలు పెంచుకునే విధానాలు తెలియజేశారు మండల వ్యవసాయ అధికారి రామ్మోహన్ వ్యవసాయ పథకాలు అన్నదాత సుఖీభవ రైతుల రిజిస్ట్రేషన్ పనిముట్లు తదితర అంశాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పలువురు రైతులు రైతు సేవా కేంద్రం వి ఎ ఎ బి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.